క్లుప్తంగా

ఉచిత కంటి వైద్యశిబిరం

భువనగిరి : మండలంలోని అనంతారం గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత్ పాఠశాలలో సుమంత్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఫక్కీర్ కొండల్‌రెడ్డి, న్యూ క్లబ్స్ డెవలప్‌మెంట్ జోన్ –2 చైర్మన్ ఎంపల్ల బుచ్చిరెడ్డి, రోటరీ ఫౌండేషన్ జోన్–2 చైర్మన్ గడ్డం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి అనిఫ్ మెహమాన్, ఉపేందర్‌రావు,ప్రధానోపాధ్యాయులు విజయ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని 20వ వార్డు పరిధిలో ఎలిమినేటి మాధవరెడ్డి షాదీఖాన వద్ద చేపట్టిన సీసీరోడ్డు పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈ విశ్వేశ్వర్‌రావు, కౌన్సిలర్ ఎండీ బాబాషరీఫ్, షాదీఖాన చైర్మన్ ఎండీ ఖలీల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: మండలంలోని సింగాయచెర్వు గ్రామంలో రూ.25లక్షలతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు శుక్రవారం సర్పంచ్ బూర్గు చంద్రకళ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, ఉపసర్పంచ్ బోరెం ప్రకాష్‌రెడ్డి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

మోత్కూరు : ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ విఫలమయ్యాడని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు. సీపీఎం పాలడుగు గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలోని జిట్టోనికుంట బావిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2015లో పాలడుగు గ్రామంలో ఎమ్మెల్యే పల్లె నిద్ర చేసి ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, చంద్రయ్య, సోమరాజు, లక్ష్మణ్, గంగయ్య పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ఆలేరురూరల్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు సుంకరి విక్రమ్ అన్నారు. శుక్రవారం మండలం పటేల్‌గుడెంలో ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందదర్భంగా పాఠశాలలోని వాటర్ ట్యాంక్, మూత్రశాలలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు జల్లి నాగరాజు, పరమేష్, రవి, గణేష్, నవీన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

బండి సంజయ్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

మోత్కూరు: బీజేపీ ఎంపీ బండి సంజయ్ లోక్‌సభలో సీఎం కేసీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జంగ శ్రీనుయాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడారు. యావత్ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం దెబ్బతినే విధంగా మాట్లాడిన బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలన్నారు రానున్న ఎన్నికల్లో కరీంనగర్ ప్రజల చేతుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

బాచుప్పలను రామన్నపేట మండలంలోనే కొనసాగించాలి

రామన్నపేట: మండలంలోని బాచుప్పల గ్రామాన్ని రామన్నపేట మండలంలోనే కొనసాగించాలని ఆ గ్రామస్తులు కోరారు. శుక్రవారం సర్పంచ్ బొక్కా క్రిష్ణవేణి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మనబోలు మండలంలో బాచుప్పల గ్రామం విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేశారు. సమావేశంలో ఆ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వాటాదారులకు 16 శాతం డివిడెండ్ చెల్లింపు

భువనగిరి: వాటాదారులకు 2022–23 సంవత్సరానికి 16 శాతం డివిడెండ్ చెల్లిస్తున్నట్లు ది యాదగిరి లక్ష్మీనర్సింహ స్వామి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మందడి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బ్యాంకు కార్యాలయ ఆవరణలో 50వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం బ్యాంకు వాటాధనం రూ. 3.90కోట్లు, డిపాజిట్లు రూ. 9412.91 లక్షలు ఉండగా రూ. 107.25 లక్షల నికర లాభం అర్జించిందని తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ వివేకానంద, డైరెక్టర్లు పద్మ, చల్లగురుగుల రఘుబాబు, సోమ రాజిరెడ్డి, ప్రభాకర్, వనమాల వనిత పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

చౌటుప్పల్ : జాతీయ రహదారిపై చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి గ్రామ శివారులో జీఎమ్మార్ టోల్‌ప్లాజా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కొండ ప్రసాద్(29) లారీడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం చౌటుప్పల్‌లో డ్యూటీ ముగించుకున్నాడు. అనంతరం బైకుపై స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఆ క్రమంలో పంతంగి టోల్‌ప్లాజా వద్ద కల్వర్టు వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వేగంగా వచ్చిన అంబులెన్సు ఢీకొట్టింది. దీంతో బైకు చాలా దూరం వెళ్లిపడిపోయింది. అదే సమయంలో బైకు నడుపుతున్న ప్రసాద్ ఎగిరి చాలా దూరంలో రోడ్డు పక్కకు పడిపోయాడు. తలకు బలమైన గాయాలవ్వడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారకుడైన అంబులెన్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ దేవేందర్ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తి విద్య కోర్సులు

- జిల్లాలో 12 పాఠశాలలు ఎంపిక
- ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు



వృత్తి విద్య కోర్సులకు ఎంపికైన బస్వాపురం పాఠశాల

భువనగిరి: పాఠశాలల స్థాయి నుంచే వృత్తివిద్య కోర్సులను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వం ఎంపిక చేసిన పాఠశాలల్లో నూతన హంగులు సమకూర్చాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి శ్రీయోజన (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా) పథకాన్ని గత విద్యా సంవత్సరంలో ప్రారంభించింది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులు అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం కొన్ని పాఠశాలను ఎంపిక చేసింది.

వసతుల కల్పనపై మొదటగా 17 పాఠశాలలు ఎంపిక

జిల్లా వ్యాప్తంగా మొత్తం 712 పాఠశాలలు ఉన్నాయి. పీఎం శ్రీ యోజన పథకానికి గత సంవత్సరంలో మొదటగా యూడైస్ ప్రకారం 17 పాఠశాలలు ఎంపికయ్యాయి. దీంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో ఉన్న అన్ని రకాల వసతుల వివరాలను ఆన్‌లైన్‌లో నివేదించారు. వీటి ఆధారంగా జిల్లా స్థాయి బృందాలు క్షేత్ర స్థాయికి వెళ్లి తనిఖీ నిర్వహించి పరిస్థితులపై నివేదికలు సమర్పించారు. ఇందులో వసతులకు అనుగుణంగా 17 పాఠశాలలు పీఎం శ్రీ యోజనక పథకానికి అర్హత సాధించాయి. కాగా.. ఎంపికైన పాఠశాలలో 2013–24నుంచి 2026–27 విద్యా సంవత్సరం వరకు విడతల వారీగా వసతులు కల్పనతోపాటు, వృత్తివిద్య కోర్సులు అమలు చేయనున్నారు.

12 పాఠశాలల్లో వృత్తి విద్య కోర్సులు

పీఎంశ్రీ పథకానికి ఎంపికైన 17 పాఠశాలల్లో వృత్తి విద్య కోర్సుల ఏర్పాటు కోసం మొదటి విడతగా 12 పాఠశాలలను ఎంపిక చేశారు. ఈ పాఠశాలల్లో వ్యవసాయం, బ్యూటీపార్లర్, ఎలక్ట్రికల్ వైరింగ్, ఐటీ టెక్నాలజీ, హోమ్ ఫర్నిచర్, మీడియా ఎంటర్‌టైన్‌మెంట్, ప్లంబర్, క్రీడలు, ఫిజికల్ ఎడ్యుకేషన్ వంటి కోర్సులు అందుబాటులో ఉండనున్నాయి.

చదువుతోపాటు ఉపాధి శిక్షణ

వృత్తివిద్య కోర్సులతో విద్యార్థులకు చదువుతో పాటు ఉపాధి శిక్షణ లభిస్తుంది. ఈ కోర్సుల వల్ల పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కలుగుతుంది. ఈ కోర్సుల నిర్వహణపై ఉన్నత అధికారుల నుంచి వచ్చిన ఆదేశాలకనుగుణంగా చర్యలు తీసుకుంటాం.

– నారాయణరెడ్డి, డీఈఓ

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

- జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే

చౌటుప్పల్ : ఉప ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తామని జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచ్‌లు వాకిటి భూలక్ష్మమ్మభూపాల్‌రెడ్డి, బాతరాజు సత్యం, ఎంపీటీసీలు బద్దం కొండల్‌రెడ్డి, బోయ ఇందిర, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు గిర్కటి నిరంజన్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఎడ్ల మహేందర్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, డిల్లీ మాధవరెడ్డి, కొత్త పర్వతాలు, జెజెరెడ్డి, చీరిక మల్లారెడ్డి, సుర్కంటి నవీన్‌రెడ్డి, బీమిడి వెంకట్‌రెడ్డి, చలమందరాజు, బీమిడి రాంరెడ్డి, సుందర్ ఉన్నారు.

మోడల్ ధోబీఘాట్ పనులకు శంకుస్థాపన

పట్టణ కేంద్రంలోని 9వ వార్డు పరిధిలో రూ.2కోట్లతో నిర్మించనున్న మోడల్ ధోబిఘాట్ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, పబ్లిక్ హెల్త్ డీఈ మనోహర్, ఏఈ వినీల్‌కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, బాబాషరీఫ్, సైదులుగౌడ్, నాగరాజు, లింగస్వామి, మల్లేష్, నర్సింహ, బాలకృష్ణ, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం



కండువా కప్పుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామ పరిధి మొర్రివానికుంట తండాకుచెందిన కాంగ్రెస్ నాయకులు శ్రీహరినాయక్, మహిపాల్‌నాయక్, రాందాస్, పోచంపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుక్క బాలస్వామి, పోతగల్ల పాండు, గోరుకంటి రమేశ్, నర్సింహాచారి, రమేశ్, సత్యనారాయణ, బాలరాజు, జగన్‌చారి, సత్తి, మోహన్‌సింగ్, రమేశ్, కుమార్, రజనీకాంత్, స్వామి తదితరులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు ఉపునూతుల వెంకటేశ్‌యాదవ్, బుర్రి రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

తుర్కపల్లి : మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు శుక్రవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, డీసీసీబీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో సర్పంచ్‌లు బీల్యానాయక్ తండ జ్యోతి భాస్కర్‌నాయక్, దయ్యంబండ తండా లలితాశ్రీనివాస్, రుస్తాపూర్ గ్రామానికి చెందిన లావణ్యనారాయణ, ధర్మారం సర్పంచ్ మాలోత్ మంగ్యా, విద్యార్థి విభాగం నాయకుడు ర్యాకెల రమేశ్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతీరాం నాయక్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



యాదగిరిగుట్ట : డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట: మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి డిమాండ్ చేశారు. శుక్రవారం యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయం ఎదుట మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ నర్సింగ్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పెద్దకందుకూర్ సర్పంచ్ సర్పంచ్ భీమగాని రాములు, కార్మికులు చంద్రమౌళి, సిద్దులు, భరత్, నరేష్, శివ, ప్రశాంత్, కొండల్, శ్రీకాంత్, అఖిల్, రాజు పలువురు నాయకులు తదితరులున్నారు.

వలిగొండ : మిషన్ భగీరథలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపెల్లి సురేందర్ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్ రావు, ఎంపీడీఓ కార్యాలయ అధికారికి వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాధారపు మల్లేశం, నగేష్, సత్యనారాయణ, శ్రీకాంత్,సురేష్, సైదులు, సురేష్, క్రిష్ణ, రాము, నర్సింహ పాల్గొన్నారు.

రేషన్‌కార్డు లేనివారికీ 'గృహలక్ష్మి' వర్తింపజేయాలి



మాట్లాడుతున్న మలిపెద్ది మల్లారెడ్డి

మోత్కూరు: రేషన్ కార్డు లేని వారికి కూడా గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల హామీలో గృహ నిర్మాణాలకు రూ.5 లక్షలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం రూ.3 లక్షలు ఇస్తామనడం ఎంతవరకు సమంజసమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడిస్తామన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్, పసునూరి యాదయ్య, గుండు శ్రీను, గుండు యాదగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలను పరిశీలించిన అదనపు కలెక్టర్

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని ఫారెస్టు, వన నర్సరీని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి శుక్రవారం సందర్శించి మొక్కలను పరిశీలించారు. నర్సరీల మొక్కలను సంరక్షించాలని, హరిత హారంలో నాటిన ప్రతి మొక్కను జియోట్యాగింగ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. అలాగే మొక్కల పురోగతిపై మొబైల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సునంద, డీఎఫ్ఓ పద్మజారాణి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీడీఓ యాదగిరి, ఏపీఓ రమేష్, ఎంపీఓ పద్మావతి పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

ఆలేరురూరల్ : తెలంగాణ రాష్ట అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదగాని హరిశంకర్‌గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్, పడాల శ్రీనివాస్ అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొమ్మిదేళ్ల పరిపాలనలో మోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ ప్రజలకు చేసిన మోసాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెరిగె శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బడుగు జాహంగీర్, తోట మల్లయ్య, కృష్ణ, బందెల సుబాష్, వీరేషం, కటకం రాజు, రమేష్, ఆంజనేయులు, సముద్రాల కల్పన, తోట శోబారాణి, కంతుల శంకర్, పేరపు ఆనంద్, రాములు, బాస్కర్ గంగేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి కేంద్రం కృషి



ర్యాలీలో పాల్గొన్న బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు

యాదగిరిగుట్ట: చేనేత కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొప్పెర శ్యామల అన్నారు. శుక్రవారం బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో చేనేత వస్త్రాల సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు మహిళలను చేనేత టవల్స్, శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సుర్వి లావణ్య, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజమణి, పట్టణ అధ్యక్షురాలు బోడ రాధ, మండల అధ్యక్షురాలు మీస కలమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు వైజయంతి, గోనె స్వరూప, సహాయ కార్యదర్శి జాలపు వనజా రెడ్డి, దొంత సుమిత్ర, రచ్చ లక్ష్మీబాయి, భారతమ్మ, గుర్రం వసంత పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయడం హర్షణీయం



ఆత్మకూరు(ఎం) : సమావేశంలో మాట్లాడుతున్న బీసు చందర్ గౌడ్

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల అభివృద్ధికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి సీడీపీ నిధులు మంజూరు చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిక్కేరు వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 4.61కోట్లు, ఉప్పలపహాడ్‌లో బిక్కేరు వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 4.68కోట్లు, మండల కేంద్రంలో నాయీబ్రహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5లక్షలు, రాఘవాపురంలో యాదవ కమ్యూనిటీ హాల్ ప్రహరీ నిర్మాణానికి రూ. 2లక్షలు, రజక సంఘం భవనం మిగులు పనులకు రూ. 3లక్షలు, ఆత్మకూరు(ఎం) హెల్త్ సెంటర్‌కు రూ. 1లక్ష మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, నాయకులు పూర్ణచందర్ రాజు, కోరె వెంకన్న, సోలిపురం అరుణ, తవటి వెంకటేశ్వర్లు బొల్లెపల్లి శ్రీహరి పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత సీడీపీ నిధుల నుంచి రూ.56 లక్షలు మంజూరు చేయడంపై ఎంపీపీ సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, గూదె బాల్‌నర్సింహ, గణేష్, సర్పంచ్‌లు నవీన్ గౌడ్, రాజన్ నాయక్, నూనావత్ అశోక్, బట్కీరు బీరప్ప, జూపల్లి భరత్ పాల్గొన్నారు.

పాఠశాలలో బోనాల ఉత్సవం



బోనాల ఉత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

తుర్కపల్లి: మండలంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్‌లో శుక్రవారం బోనాల ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డప్పు చప్పులతో పోతరాజు ఆటలతో బోనాలు ఎత్తుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాంటెండెంట్ పడాల శ్రీనివాస్, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

మోదీ, అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ముస్లిం జేఏసీ నాయకులు

భువనగిరిటౌన్: మణిపూర్, హర్యానా రాష్ట్రాల్లో అమాయక ప్రజల మధ్య చిచ్చుపెట్టి హింసాకాండ సృష్టించిన బీజేపీ ప్రభుత్వాల తీరుకు నిరసనగా భువనగిరి పట్టణంలో శుక్రవారం ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా ఫ్లెక్సీలను దహనం చేశారు. కార్యక్రమంలో అతహర్, స్టాన్లీ, అబేద్‌అలీ, అవైస్‌చిస్తీ, మజహర్, ఇస్తియాక్, మునీర్, ముబీన్, నేహాల్, ముజహిద్, బషీర్, సాజీబ అయజ్ పాల్గొన్నారు.

హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన

ఆత్మకూరు(ఎం): మహిళలు హెల్ప్‌లైన్ నంబర్లను సద్వినియోగం చేసుకోవాలని షీటీం బృందం సభ్యులు లిఖిత, భార్గవి, హర్ష కోరారు. శుక్రవారం అంగన్‌వాడీ టీచర్లు, కేజీబీవీ సీఆర్పీలకు హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

యాదగిరిగుట్ట: విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని లయన్స్ క్లబ్ డయాబెటిస్ రాష్ట్ర కార్యదర్శి జీఆర్ స్వరూప, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ 320డి జీఆర్ సూర్యరాజ్ అన్నారు. యాదగిరిగుట్టలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో, సాంస్కృతిక పాఠశాలలో విద్యార్థులకు జీఆర్ నిర్మల జ్ఞాపకార్థం శుక్రవారం నోట్ బుక్స్, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ లోకల్ అడ్వైజరీ బోర్డు సభ్యులు వడ్లోజు వెంకటేష్, జూపల్లి మంజులరావు, తుమ్మల శర్మ, స్వరూప, నిర్మల, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్.ఎం. సబేరా, ఉపాధ్యాయులు నిర్మల, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులను గుర్తించాలి

తుర్కపల్లి: గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్నకిష్టయ్య అన్నారు. గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి అధ్యక్షతన శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజ్‌కుమార్, పెంటయ్య, దేవయ్య, బాలయ్య, క్రిష్ణ, రంగరాజు, నాగేశ్, నరేశ్, శేఖర్, ఎల్లేశ్, షరీఫ్, దుర్గయ్య, స్వామి, సత్యనారాయణ, ఆసిఫ్, అలీ, శ్రీనివాస్, శివయ్య ఉన్నారు.

హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి

గుండాల : గుండాల–నూనెగూడెం గ్రామాల మధ్య బిక్కేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, నూనెగూడెం మాజీ సర్పంచ్ అండెం నర్సిరెడ్డి మాట్లాడుతూ బ్రిడ్జికి గండి పడటంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టినప్పటికీ వర్షాలు కురిసినప్పుడు ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అన్నెపర్తి యాదగిరి, పాలడుగు మల్లేష్, మహ్మద్, శ్రీనివాస్, హరికృష్ణ, లక్ష్మి, లింగమ్మ పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడికి సన్మానం

చౌటుప్పల్ : డీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన అండెం సంజీవరెడ్డిని శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గోద శ్రీనివాస్, వెంకటేష్, పన్నాల రాజిరెడ్డి, ఎర్ర విక్రమ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు యోగా నేర్చుకోవాలి

చౌటుప్పల్ : విద్యార్థులు యోగాసనాలు నేర్చుకోవాలని ఆర్ట్ ఆఫ్ రిలాక్సేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ప్రతాప్ మహారాజ్ గురూజీ అన్నారు. మున్సిపాలిటీ పరిధి లక్కారం గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన యోగా శిక్షణ తరగతులను శుక్రవారం ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.దీప, తిరునగరి నరసింహ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

రాజాపేట తహసీల్దార్ బదిలీ

రాజాపేట: రాజాపేట తహసీల్దార్ రవికుమార్ సూర్యాపేట మండలానికి బదిలీ అయ్యారు. ఈమేరకు శుక్రవారం సీసీఎల్ఏ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

వార్డుల అభివృద్ధికి కృషి

భువనగిరిటౌన్: భువనగిరి మున్సిపాలిటీలోని వార్డులను దశల వారీగా అభివృద్ధి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని పహాడినగర్‌లోని మదీనా మసీద్ వద్ద మున్సిపల్ ప్రత్యేక నిధులు ద్వారా చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అజీమ్, హబీబ్, శ్రీనివాస్, బబ్లూ, బాబా, ఆమెర్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

భువనగిరి అసెంబ్లీ టికెట్ బీసీలకే ఇవ్వాలి

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి అసెంబ్లీ టికెట్ బీసీలకే ఇవ్వాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీలు బీసీ అభ్యర్థికి టికెట్ ఇవ్వాలన్నారు. రాజ్యాధికారం కోసం బహుజనులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. జనాభా ప్రతిపాదికన చట్టసభల్లో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ముసునూరి యాదగిరి, చింతకింది రమేశ్, జోగు శ్రీనివాస్, వల్లమల్ల యాదగిరి, కొయ్యడ నర్సింహ, బైరు రామాంజనేయులు, కుక్క బాలనర్సింహ, రవి, శివ, భూషణ్, శ్రీను, చింతల ప్రకాశ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

బొమ్మలరామారం : మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉప్పల జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఈటబోయిన బాలకృష్ణ, ఉపాధ్యక్షుడిగా పొలగాని కర్ణాకర్ గౌడ్, కోశాధికారిగా ఎలబోయిన శ్రీహరిని, కార్యవర్గ సభ్యులుగా ఎడిజర్ల భూపాల్, బేతాల శ్రీనివాస్, జూపల్లి బాలకృష్ణ, దాసరి కృష్ణారెడ్డి, వడ్లకొండ అనిల్, గూదె బీరుమల్లయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని బండసోమారం గ్రామానికి చెందిన దంతూరి ఇస్తారి ఇటీవల మృతి చెందాడు. చందుపట్ల పీఏసీఎస్ డివిడెండ్ నిధి నుంచి మృతుడి కుటుంబానికి శుక్రవారం రూ. 30 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో సంఘం చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు భూర్గు సౌజన్యలక్ష్మారెడ్డి, లక్ష్మీ, మల్లారెడ్డి ఉన్నారు.

గుండాల : మండలంలోని నూనెగూడెం గ్రామ పంచాయతీలో పని చేస్తూ గుండెపోటుతో మృతి చెందిన పాలడుగు అరవింద్ కుటుంబానికి తోటి స్నేహితులు రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మల్లేష్, సాయి పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ప్రొద్దటూరు గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ పరామర్శించారు. అనంతరం రూ. 25 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల నర్సయ్యకు నివాళి

వలిగొండ : మండలంలోని నరసాయగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య మృతిచెందారు. శుక్రవారం నర్సయ్య చిత్రపటానికి స్థానిక నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్,పాశం సత్తిరెడ్డి, బోళ్ల శ్రీనివాస్, కుంభం వెంకటపాపి రెడ్డి, కొకల కిష్టయ్య, వెంకటేశం, వెంకన్న, సహదేవ, పల్లెర్ల సుధాకర్, వెంకటేశం, ప్రభాకర్ పాల్గొన్నారు.

పుట్టపాకలో బస్‌పాస్ మేళా

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామంలో దివ్యాంగుల కోసం శుక్రవారం బస్‌పాస్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమాంలో నల్లగొండ డిపో అధికారి పాపయ్య, సర్పంచ్ భాస్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

వలిగొండ : ట్రాక్టర్ అదుపుతప్పి కాల్వలో పడడంతో డ్రైవర్‌గా గాయాలయ్యాయి. వలిగొండ మండలం వేములకొండకు చెందిన బందారపు చంద్రశేఖర్ శుక్రవారం ట్రాక్టర్‌ను తోలుకుంటూ వ్యవసాయ బావి వద్దకు వెళ్తున్నాడు. గ్రామ సమీపంలోని పెద్ద చెరువు వద్దకు వెళ్లగానే ట్రాక్టర్ అదుపు తప్పి కాల్వలో పడిపోవడంతో అతడికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం వలిగొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

పాఠశాల స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి పాఠశాల క్రీడా స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్‌గౌడ్ కోరారు. ఈమేరకు శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో మోతీరాంతండా సర్పంచ్ బిచ్చునాయక్, ముల్కలపల్లి ఎంపీటీసీ సభ్యులు ధీరావత్ రాజేశ్ నాయక్, సేవాదళ్ అధ్యక్షుడు అశోక్, యాదగిరి, సురేశ్, హరినాథ్, రమేశ్, వాలునాయక్, మౌర్య నాయక్, యాదగిరి, కనకరాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మేరీ మట్టీ– మేరీ దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎం. మాధవి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌క్యాన్ల పంపిణీ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు వాటర్ క్యాన్లను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రేపాక స్వామి, ఎంపీటీసీ రేపాక మౌనిక, క్రిష్ణస్వామి, ఎండీ అజ్జు, భిక్షం గౌడ్, సంధ్య రాజు, సంతోష, పద్మ, రజిని, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నార్థకంగా విద్యాబోధన

- డిప్యుటేషన్‌పై వెళ్లిన కొరటికల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు
- ఇక్కడ బోధించే వారు లేక విద్యార్థుల అవస్థలు
- ఉపాధ్యాయులను నియమించాలని కోరుతున్న గ్రామస్తులు



ఉపాధ్యాయులు రాకపోవడంతో ఆడుకుంటున్న విద్యార్థులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు విద్యాబోధన ప్రశ్నార్థకంగా మారింది. పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు 22 మంది విద్యార్థులు ఉంటారు. ప్రధానోపాధ్యాయురాలితోపాటు మరో ఉపాధ్యాయురాలు విధులు నిర్వర్తిస్తుంటారు. ఇటీవల ప్రధానోపాధ్యాయులు స్వప్న, ఉపాధ్యాయులు సునీత డిప్యుటేషన్‌పై బీబీనగర్ మండలానికి వెళ్లారు. దీంతో పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించే వారు లేకపోవడంతో ఇదే మండలంలోని లింగరాజుపల్లిలోని ఉపాధ్యాయులు మాధవిని డిప్యుటేషన్‌పై ఇక్కడకు పంపించారు. ఈ ఉపాధ్యాయురాలు కూడా సెలవు పెట్టడంతో ప్రస్తుతం పాఠశాలకు ఉపాధ్యాయులు లేకుండా పోయారు. దీంతో విద్యార్థులు ఉదయం వచ్చి, సాయంత్రం పోతున్నారు. కానీ విద్యాబోధన మాత్రం లేదు. ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు విద్యాబోధన జరిగేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈవిషయంపై ఎంఈఓ శ్రీధర్‌ను వివరణ కోరగా.. ఈ విషయం తన దృష్టికి రాలేదని తెలిపారు. సోమవారం ఇద్దరు టీచర్లను డిప్యుటేషన్‌పై కొరటికల్ పాఠశాలకు పంపించి, పిల్లల చదువుకు ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు.